నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నిజామాబాద్-కామారెడ్డి
శనివారం | ఏప్రిల్ 06, 2024 | www.navatelangana.com

మాజీ ఎమ్మెల్యే పుట్టినరోజు వేడుకలు



నవతెలంగాణ-వర్ని

మోస్రా మండలం చింతకుంట గ్రామంలో గల అనాథ వృద్ధుల ఆశ్రమంలో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి ఏనుగు రవీందర్‌రెడ్డి జన్మదిన వేడుకలు నిర్వహించారు. వృద్ధుల మధ్య కేక్‌కట్ చేశారు. అనంతరం వృద్ధులకు పండ్లు, అన్నదానం, బట్టలను పంపిణీ చేశారు. బాన్సువాడ నియోజకవర్గంలో ప్రతి మండల స్థాయి నుంచి గ్రామీణ స్థాయి వరకు అయన జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తల మధ్య కేక్ కట్ చేశారు. కేంద్రాల్లో ప్రధాన సెంటర్లలో భారీ కేకులు కట్ చేసి సంబరాలు జరుపుకొని రవీందర్‌రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపినారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు ఎలమంచిలి శ్రీనివాస్‌రావు, మండల అధ్యక్షులు లక్ష్మణ్, చందూర్ మండల సీనియర్ నాయకులు శ్రీనివాస్‌గౌడ్, చందూర్ మండల ఉపాధ్యక్షులు నేరేడు కృష్ణ, మాసాని శ్రీనివాసరావు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

దళారులను నమ్మి మోసపోవద్దు

- వరి కొనుగోలు కేంద్రం ప్రారంభం

నవతెలంగాణ-సదాశివనగర్

దళారులను అమ్మి మోసపోవద్దని మానిటరింగ్ అధికారి సురేష్ అన్నారు. శుక్రవారం మండలంలోని ఉత్నూర్ ప్రాథమిక సహకార సంఘం పరిధిలోని యాచారంలో వరి కొనుగోలు కేంద్రాన్ని మానిటరింగ్ అధికారి సురేష్ ప్రారంబించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కొనుగోలు కేంద్రాన్ని ప్రతి రైతు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. కార్యక్రమంలో ఈఓ నహిమోద్దిన్, రైతులు, తదితరులు పాల్గొన్నారు.



కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న అధికారి సురేష్

చెరువును తోడేస్తున్నారు..

- ముచ్కూర్ నల్లమట్టి పేరిట అక్రమ దందా
- పట్టించుకోని సంబంధిత అధికారులు

నవతెలంగాణ-భీంగల్

చెట్టు పేరు చెప్పుకొని కాయలు అమ్ముకున్న చందంగా ఉంది నల్ల మట్టి దళారులు తీరు. వ్యవసాయ రంగం పేరు చెప్పి రైతుల పంట చేలకు అవసరమయ్యే నల్ల మట్టిని చెరువుల నుండి తీస్తూ అక్రమంగా అమ్ముకుంటున్నారు. ఇంత జరుగుతున్నా సంబంధిత అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. దీంతో తమకు అడ్డు అదుపు లేదంటూ ప్రతినిత్యం పదుల సంఖ్యలో భారీ టిప్పర్లతో చెరువు మట్టిని మండలంలోని ముచ్కూర్ చెరువు నుంచి వేల్పూర్, కమ్మర్‌పల్లి, మోర్తాడ్ మండలాలకు తరలిస్తున్నారు.

భీంగల్ మండలంలోని ముచ్కూర్ గ్రామంలోని రెండు చెరువుల నుండి నల్ల మట్టిని తీస్తూ ఒక్కో టిప్పర్ కు 15 నుండి 20 వేల వరకు వసూలు చేస్తూ అక్రమ వ్యాపారం కొనసాగిస్తున్నారు. ప్రతినిత్యం గ్రామం నుండి అధిక లోడుతో భారీ టిప్పర్లు వెళ్లడంతో రోడ్లన్నీ ధ్వంసం అవ్వడంతో పాటు దుమ్ము, ధూళి ఇళ్లలోకి వచ్చి చేరుతుందని గ్రామ ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. పైగా ప్రస్తుతం ఒంటిపూట బడులు కొనసాగడం వల్ల చిన్నపిల్లలు రోడ్లపై ఆడుకోవడంతో ఈ భారీ టిప్పర్లతో ఇప్పుడు ఏం జరుగుతుందోనని ఆందోళన చెందుతున్నారు.

లక్షలు వెచ్చించి వేయించిన రోడ్లన్నీ ధ్వంసం అవుతున్నాయి. అధిక లోడుతో వస్తున్న టిప్పర్ల పక్కనుండి వెళ్లే వాహనదారులపై మట్టి పిల్లల పడి గాయాల పాలవుతున్నారు. భీంగల్ పట్టణ కేంద్రంలోని బస్టాండ్ ప్రాంతంలో రద్దీగా ఉండే జనాల మధ్య నుంచి ఈ భారీ టిప్పర్ లు వెళుతున్నాయి.ఒకరిద్దరూ వ్యాపారులు తమ స్వలాభం కోసం గ్రామ వనరుని ఇతర ప్రాంతాలకు అమ్ముకొని జేబులో లబ్దిపొందుతున్నారని ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి.



టిపట్టర్‌లో నల్లమట్టిని తీసుకెళ్తున్న దృశ్యం

నిబంధనలు తుంగలో తొక్కి

వ్యవసాయ రంగానికి అవసరమయ్యే నల్ల మట్టిని ఇతర ప్రాంతాలకు కాకుండా అదే ప్రాంత రైతులు ఒక మీటరు లోతుమేరా మట్టిని తీసుకోవాల్సి ఉంది. ఇలాంటి నిబంధనలు తమకేవి పట్టనట్లు కొందరు దళారులు చెరువులలో మట్టిని ఆ ప్రాంత రైతులకు కాకుండా ఇతర ప్రాంత రైతులకు అమ్మి సొమ్ముచేసుకుంటున్నారు. పైగా ఐదు ఆరు మీటర్ల లోతు మట్టిని తీయడంతో పెద్ద పెద్ద గొయ్యిలు ఏర్పడుతున్నాయి. ఇప్పుడు ఏర్పడిన గొయ్యిలే వర్షాకాలం నీటితో నిండి మృత్య కూపాలుగా మారుతున్నాయి.

ప్రతి సంవత్సరం తెగుతున్న చెరువులు

ముచ్కూర్ గ్రామంలోని నల్ల చెరువు ప్రతి సంవత్సరం కురుస్తున్న వర్షాలకు కట్ట తెగిపోయి పంటపొలాలు దెబ్బతింటున్నాయి. ప్రతి వేసవికాలం ఈ చెరువులో నల్ల మట్టిని లోతుగా తీయడంతో నీటి సామర్థ్యం ఎక్కువగా అయ్యి కట్ట తెగిపోతుందని ఆ ప్రాంత రైతులు, గ్రామస్తులు ఎన్నిసార్లు అధికారుల దృష్టికి తీసుకువచ్చినా నల్ల మట్టిని ఆపలేకపోతున్నారు.

సంబంధిత అధికారుల జాడేది

చెరువులను కాపాడే ఇరిగేషన్, రెవెన్యూ, రోడ్లను కాపాడే ఆర్ అండ్ బి, అధిక లోడ్లను నియంత్రించే ఆర్టీఏ అధికారులు ఒక్కసారి కూడా కన్నెత్తి చూడడం లేదు. దీంతో తమ దందాను యథేచ్ఛగా కొనసాగిస్తున్నారు. అధికారులు ఇప్పటికైనా దృష్టి సారించి చెరువులను కాపాడి ఆ గ్రామ ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూడాలని కోరుతున్నారు.

'బిజినెస్' పాటిల్

- వ్యాపారాల కోసమే బీబీపాటిల్ పార్టీల మార్పు
- కార్యకర్తలను గుండెల్లో పెట్టుకుంటాం..
- కాంగ్రెస్ అభ్యర్థి సురేశ్‌షెట్కార్‌ను గెలిపించండి
- ఎమ్మెల్యే మదన్మోహన్ రావు



మాట్లాడుతున్న ఎమ్మెల్యే మదన్‌మోహన్‌రావు

నవతెలంగాణ-లింగంపేట్



మాట్లాడుతున్న షెట్కార్

తన వ్యాపారం కోసమే బీబీపాటిల్ బీఆర్ఎస్ నుంచి బీజేపీలోకి మారాడని, ఆయనకు ప్రజలకన్నా తన వ్యాపారాలే ముఖ్యమని, ఆయన 'బిజినెస్' పాటిల్ అని ఎమ్మెల్యే మదన్మోహన్ రావు ఎద్దేవ చేశారు. లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో లింగంపేట్ మండలంలోని లింగంపల్లి గ్రామ శివారులోని ఎల్లారెడ్డి నియోజకవర్గ సన్నాహక సమావేశాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మదన్మోహన్‌రావు మాట్లాడారు. 10 సంవత్సరాల పాటు ఎంపీగా పని చేసిన బీబీ పాటిల్‌కు నియోజకవర్గ ప్రజలు ఓటర్లు బాయ్ చెప్పాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. తన వ్యాపారాలను కాపాడుకునేందుకు పాటిల్ పార్టీ మారినట్లు విమర్శించారు. రానున్న ఎన్నికల్లో బిబి పాటిల్‌ను కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రశ్నించాలని సూచించారు. పది సంవత్సరాల పాటు ఎంపీగా ఉన్న బిబి పాటిల్ ఎల్లారెడ్డి నియోజకవర్గంలో పది గ్రామాలను పర్యటించిన దాఖలాలు లేవని అన్నారు.

రానున్న పార్లమెంటు ఎన్నికల్లో బిబి పార్టీలను సాగనంపాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. కార్యకర్తలకు అందుబాటులో ఉంటూ వారి కష్టసుఖాల్లో పాలుపంచుకుంటానని వెల్లడించారు. పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు సైనికులుగా పని చేయాలని, కష్టపడ్డ వారికి నామినేటెడ్ పదవులు ఇస్తామన్నారు.

10 సంవత్సరాల పాటు బీఆర్ఎస్ పాలనలో మిషన్ భగీరథ పథకం కింద కోట్లాది రూపాయలు వెచ్చించినా గ్రామాలకు తండాలకు తాగునీటి అందరం లేదన్నారు. గాంధారి మండలంలోని సోమవారం తండాలో తాగునీటి సమస్యలను తీవ్రంగా ఉందన్నారు. సొంత నిధులతో గ్రామాల్లో బోరు బావులు తవ్వించి తాగునీటి సమస్య పరిష్కరిస్తున్నానని వెల్లడించారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడంలో విఫలమైందన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే 30 వేల ఉద్యోగాలు ఇచ్చినట్లు వెల్లడించారు. కాంగ్రెస్ అభ్యర్థి సురేశ్ షెట్కార్‌ను అత్యంత భార మెజార్టీతో గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు.

అనంతరం కాంగ్రెస్ పార్టీ జహీరాబాద్ పార్లమెంట్ అభ్యర్థి సురేష్ షెట్కర్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ తెలంగాణను ఇచ్చిందన్నారు. బిబి పాటిల్ జహీరాబాద్ నియోజకవర్గం నుండి రెండు పర్యాయాలు ఎంపీగా గెలిపిస్తే చేసిన అభివృద్ధి శూన్యమన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధించిన అనంతరం నియోజకవర్గంలో ఎల్లారెడ్డి నియోజకవర్గంలో జాజాల సురేందర్ ను ఎమ్మెల్యేగా గెలుపొందిస్తే కాంగ్రెస్ పార్టీని విస్మరించి బీఆర్ఎస్ పార్టీలో చేరి పార్టీని ద్రోహం చేశారని విమర్శించారు. ఎంపీ ఎన్నికల్లో సైతం అప్పట్లో మదన్‌మోమన్‌రావు స్వల్ప మెజార్టీతో ఓటమి చెందినట్లు గుర్తు చేశారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నుండి బరిలో ఉన్న తనకు అత్యధిక మెజార్టీ అందించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కైలా శ్రీనివాసరావు, లింగంపేట్ జెడ్పిటిసి ఏలేటి శ్రీలత సంతోష్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మైనార్టీ నాయకులు కాసిఫ్, లింగంపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బుర్ర నారా గౌడ్, మండల పరిషత్ ఉపాధ్యక్షుడు విట్టల్ రెడ్డి ఎల్లారెడ్డి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సిద్ధారెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు ఖదీర్ ఎల్లమయ్య ఫతియొద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరిన ఎల్లారెడ్డి జడ్పీటీసీ

ఎల్లారెడ్డి జడ్పీటీసీ ఉషాగౌడ్ ఎమ్మెల్యే మదన్‌మోహన్, అభ్యర్థి సురేశ్ షెట్కార్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. జడ్పిటిసితో పాటు పలువురు నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు.

అప్పుల బాధతో మాజీ ఆర్మీ జవాన్ ఆత్మహత్య



నవతెలంగాణ-జక్రాన్‌పల్లి

మాజీ ఆర్మీ జవాన్ అప్పుల బాధతో ఆత్మహత్య చేసుకున్నట్లు జక్రాన్‌పల్లి ఎస్సై తిరుపతి శుక్రవారం తెలిపారు. ఎస్సై వివరాల ప్రకారం.. మండలంలోని పడకల్ గ్రామానికి చెందిన బోండ్ల భరత్(30) ఉద్యోగరీత్యా ఆర్మీ జవాన్‌గా పనిచేశారు. ఉద్యోగంలో మూడేండ్లుగా చేరకపోవడంతో ఉద్యోగం నుంచి తొలగించారు. పోయిన ఉద్యోగాన్ని సంపాదించుకోవాలని అధికారుల దగ్గరికి తిరగడంతో అప్పుల పాలైయ్యారు. దీంతో పాటు కుటుంబపోషణకు అప్పులు చేయాల్సి వచ్చింది. ఉద్యోగం రాక, అప్పుల తీర్చే మార్గం లేక గురువారం రాత్రి వేళలో ఇంట్లో ఎవరు లేని సమయంలో ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నారని ఎస్సై తిరుపతి తెలిపారు. పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాసుపత్రికి మృతదేహాన్ని తరలించడం జరిగింది. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.

8న ఎస్ఎఫ్ఐ 23వ మహాసభలు

నవతెలంగాణ-కంఠేశ్వర్

నిజామాబాద్ నగర కమిటీ ఆధ్వర్యంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యాలయంలో ఈనెల 8వ తేదీన నిర్వహించబోయే ఎస్ఎఫ్ఐ నిజామాబాద్ జిల్లా 23వ మహాసభలను విజయవంతం చేయాలని విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా నగర కార్యదర్శి పోషమైన మహేష్ మాట్లాడుతూ.. భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ 1970 డిసెంబర్ 30,31వ తేదీల్లో కేరళ రాష్ట్రంలోనీ తిరువనంతపురం అనే పట్టణంలో అధ్యయనం, పోరాటం అనే నినాదాలతో స్వాతంత్రం, ప్రజాస్వామ్యం, సోషలిజం అనే లక్ష్యాలతో ఆవిర్భవించి గల్లీ నుంచి ఢిల్లీ వరకు ఎల్కేజీ నుంచి పీజీ వరకు ఉన్న విద్యారంగ సమస్యల పరిష్కారం కొరకు అలుపెరగని పోరాటాలు చేస్తుందని అన్నారు. అలాగే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న విద్యా వ్యతిరేక విధానాల పట్ల విద్యార్థులందరినీ ఎప్పటికప్పుడు చైతన్య పరుస్తూ ఉద్యమాలు నిర్మిస్తూ సమస్యలు పరిష్కారం చేయడంలో ముందుంటుందని అన్నారు. అదేవిధంగా ఈ మహాసభల్లో గత రెండు సంవత్సరాల కాలంలో చేసిన ఉద్యమాన్ని సమీక్షించుకొని, భవిష్యత్తులో విద్యారంగ సమస్యల పరిష్కారానికి చేయాల్సినటువంటి కృషిని, కార్యచరణను ఈ మహాసభ వేదికగా చర్చించుకోవడం జరుగుతుందని అన్నారు. కార్యక్రమంలో నగర అధ్యక్షులు గణేష్, నగర ఉపాధ్యక్షులు అన్వేష్, నగర కమిటీ నాయకులు కార్తీక్, అభిలాష్, ఆకాష్, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

రాష్ట్రస్థాయి చిత్రకారిణికి ఘన సన్మానం



నవతెలంగాణ-బోధన్

పట్టణానికి చెందిన ప్రముఖ చిత్రకారిణి అవంతికను శుక్రవారం ఎమ్మార్పీఎస్ నాయకులు, తట్టికోట కాలనీ దళిత సంఘం నాయకులు ఆమెను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ బోధన్ నియోజకవర్గ ఇన్‌చార్జి అద్దంకి లింగయ్య మాట్లాడుతూ.. నిరుపేద దళిత కుటుంబంలో జన్మించిన అవంతిక గత నెలలో సాగంటి ఆర్ట్ అకాడమీ వరంగల్, రాష్ట్ర వ్యాప్తంగా ఓరుగల్లు కళావైభవం పేరుతో నిర్వహించిన చిత్రకళ పోటీలలో అవంతిక చిత్రకళా పోటీలో పాల్గొని రాష్ట్రస్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచి ప్రతిభ చూపారని అన్నారు. నేటి యువత వారిలోని సృజనాత్మక శక్తిని గుర్తించి ఇష్టం ఉన్న రంగాలలో రాణించాలని, దాంతో వారు అన్ని రంగాలలో విజయం సాధించే అవకాశం ఉంటుందని అన్నారు. చిత్రకళలో ఎందరో గొప్ప గొప్ప కళాకారులు ప్రపంచవ్యాప్తంగా పేరు సాధించారని వారిని ఆదర్శంగా తీసుకొని అవంతిక భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు డప్పుల చంద్రయ్య, వీరపురం పోశెట్టి, బ్యాంక్ రాములు, సుధాకర్, డ్రాయింగ్ టీచర్ సావిత్రి, అద్దంకి హుస్సేన్, పవన్, విజయ్, ప్రేమ్ కుమార్, భాస్కర్, మరయ్య, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన ఇందూరు తిరుమల బ్రహ్మోత్సవాలు



నవతెలంగాణ-మోపాల్

మండలంలోని నర్సింగ్‌పల్లి గ్రామ శివారులో గల ఇందూరు తిరుమల క్షేత్రంలో ఏడు రోజులుగా కొనసాగిన బ్రహ్మోత్సవాలు శుక్రవారంతో ముగిసాయి.చివరిరోజు శుక్రవారం మూలవిరాటు ఉత్సవానంతరం స్నాపన సేవతో బ్రహ్మోత్సవాలను ముగించారు. యజ్ఞాచార్యులు అర్చక స్వాములు వేద పండితులు 108 కళశాల్లో అభిషేక గంగను తీసుకొచ్చి స్వామి వారికి ఉత్సవానంతర అభిషేకం చేసి బ్రహ్మోత్సవాలను ముగించారు. శ్రీశ్రీశ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ చిన్న జీయర్ స్వామి మంగళా శాసనములతో శ్రీశ్రీశ్రీ త్రిదండి దేవనాథ జీయరు స్వామి ప్రత్యక్ష పర్యవేక్షణలో ఆచార్య గంగోత్రి రామానుజ దాస్ స్వామి ఆశీస్సులతో బ్రహ్మోత్సవాలు అద్భుతంగా పరిపూర్ణం అయ్యాయని ఆలయ ధర్మకర్త శ్రీ నరసింహారెడ్డి అన్నారు. కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు నర్సింహారెడ్డి దంపతులు, విజయసింహారెడ్డి దంపతులు, సుదర్శన్‌రెడ్డి దంపతులు, రవీందర్ యాదవ్, నర్సారెడ్డి, నరాల సుధాకర్, ప్రసాద్, రమేష్, భాస్కర్, నరేందర్, మురళి, సురేశ్, సాయిలు, యాజ్ఞాచార్యులు సత్యన్నారాయణాచార్యులు, రోహిత్ కుమారాచార్యులు, శ్రీకర్ కుమారాచార్యులు విజయ్ స్వామి, తదితరులు పాల్గొన్నారు.

చలివేంద్రం ప్రారంభం

నవతెలంగాణ-ముప్కాల్

మండల కేంద్రంలో స్థానిక గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో శుక్రవారం గ్రామస్థుల సౌకర్యార్థం చలివేంద్రంను ప్రారంభించారు. ప్రస్తుత వేసవికాలంలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు ఈ నిర్ణయం తీసుకోవడం జరిగిందని అన్నారు. కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ విజయ్‌కుమార్, గ్రామ పెద్దలు బద్దం నర్సారెడ్డి, టి.సాయన్న, గంగారాం, ఓ.రమేష్, సాయిలు, కిషన్, స్థానిక ఆటో యూనియన్ కార్మికులు, పంచాయతీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

- సొసైటీ కార్యదర్శి మహేష్

నవతెలంగాణ-నవీపేట్

ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకొని లబ్ధి పొందాలని సొసైటీ కార్యదర్శి మహేష్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని సహకార సంఘంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పౌరసరఫరాల శాఖ ఆధ్వర్యంలో ఎఇఓ సుప్రియ ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్యదర్శి మహేష్ మాట్లాడుతూ.. ఏ గ్రేడ్‌కు రూ.2283, సాధారణ రకానికి రూ.2183 ప్రభుత్వం మద్దతు ధరను ఇస్తుందని కొనుగోలు కేంద్రాలకు ధాన్యాన్ని తరలించి రైతులు లబ్ధి పొందాలని సూచించారు. కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ అబ్బన్న, డైరెక్టర్లు సౌదా శ్రీనివాస్, గణేష్, రాము, గోపి, రైతులు పాల్గొన్నారు.



కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న కార్యదర్శి మహేష్

మార్కెట్‌యార్డుకు సెలవులు

- 12న పున: ప్రారంభం


నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

పండుగల నేపథ్యంలో నిజామాబాద్ మార్కెట్ యార్డుకు వరుస సెలవులు ప్రకటించారు. ఈనెల 08న అమావాస్య, 9న ఉగాది, ఈనెల 11న రంజాన్ పండగ ఉన్నందున 10న టెండర్లు కాంటాలు బంద్ ఉంచాలని నిజామాబాద్ మర్చంట్ అసోసియేషన్ వారు మార్కెట్ కమిటీని కోరారు. ఈ నేపథ్యంలో ఈ నెల 8వ తేదీ నుంచి 11వ తేదీ వరకు మార్కెట్ యార్డుకు సెలువులు ప్రకటించినట్టు మార్కెట్ కమిటీ సెక్రటరీ వెంకటేశం శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. 12వ తేదీన తిరిగి ప్రారంభించనున్నట్లు తెలిపారు. కావున రైతులు గమనించి తమ పంట ఉత్పత్తులను మార్కెట్‌యార్డుకు సెలవు రోజుల్లో తీసుకురావొద్దని సూచించారు.

ఆర్ఎంపీని బెదిరించి దోపిడీ

- దుండగులను అరెస్ట్ చేసిన పోలీసులు

నవతెలంగాణ-జక్రాన్‌పల్లి



మాట్లాడుతున్న పోలీసులు

ఆర్ఎంపీలను బెదిరించి దోపిడీ చేసిన దొంగలను అరెస్టు చేసి రిమాండ్‌కు పంపినట్లు ఎస్సై తిరుపతి శుక్రవారం తెలిపారు. ఈ నెల 3వ తేదీనా మధ్యాహ్నం కొలిపాక గ్రామానికి చెందిన ఆర్ఎంపీ పసుల గంగాధర్‌ను ట్రిట్‌మెంట్ నిమిత్తమై ఇద్దరు గుర్తుతెలియని వ్యక్తులు బైక్ మీద ఎక్కించుకొని గ్రామ పరిసరాల్లోని నిర్మాణ ప్రదేశంలోకి తీసుకెళ్లారు. కత్తి చూపించి తన దగ్గర ఉన్న బంగారు ఉంగరం, 5000 నగదు ఒక సెల్ ఫోను దోచుకుని వెళ్లడంతో ఫిర్యాదు చేశారు. శుక్రవారం ఆర్మూరు వడ్డెర కాలానికి చెందిన చిన్న గంగాధర్ అలియాస్ దేవల నరసయ్య, తొర్లికొండకు చెందిన కాటుపల్లి సతీష అలియాస్ గంగారెడ్డి అనే ఇద్దరు వ్యక్తులను అరెస్ట్ చేసి వీరి వద్దనుండి దోపిడీ చేసిన బంగారు ఉంగరం, ఒక సెల్ ఫోన్ మరియు 1500 రూపాయల నగదు, వారి ఉపయోగించిన బైక్ కూడా స్వాధీనం చేసుకుని రిమాండ్‌కు తరలించినట్టు ఎస్ఐ తిరుపతి తెలిపారు

బోధన్‌లో బాలుడి అదృశ్యం

నవతెలంగాణ-బోధన్

బోధన్ పట్టణంలోని రాకాసిపేట్ గోసంబస్తికి చెందిన మెనిమేల ప్రవీణ్, రేణుక దంపతుల 6 సంవత్సరాల కుమారుడు శుక్రవారం సమీపంలోని హనుమాన్ ఆలయం సమీపంలో కూలీ పనికి వెళ్లిన సంధర్భంగ బాలుడు ఆడుకుంటు తప్పిపోయాడని బోధన్ పట్టణ సీఐ వీరయ్య తెలిపారు.బాలుడి తల్లి కూలీ పనులు చేస్తుండగా ఆడుకుంటానని చెప్పిన కుమారుడు ఎంతకు తిరిగిరాకపోవడంతో ఆమే సమీప ప్రాంతంలో గాలించింది. అయిన బాలుడి ఆచూకీ లభించకపోవడంతో బాలుడి తల్లిదండ్రులు పట్టణ పోలీసు స్టేషన్ లో ఫిర్యాదు చేశారని వారి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ వీరయ్య తెలిపారు.అలాగే పోలీసు సిబ్బందిని రెండు బందాలుగా చేసి గాలింపు చేపడుతున్నట్లు తెలిపారు.

లారీపై కూలీ పనికి వెళ్లిన వ్యక్తి అదశ్యం

బోధన్ పట్టణంలోని తట్టికోట కాలనీకి చెందిన ముజాఫర్ హుసేన్ గతనెల 27న ఆసిఫాబాద్ పట్టణానికి పశువుల ఎముకల లోడ్ తీసుకురావడానికి లారీ డ్రైవర్ బుజుర్గ్ తో కలిసి వెళ్లాడని కాని కూలీ పనికి వెళ్లిన వ్యక్తి నేటి వరకు తిరిగి రాలేదని, లారీ డ్రైవర్ ఒక్కడే తిరిగి వచ్చాడని తెలిపారు. ఆయన కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ వీరయ్య తెలిపారు.



సీసీ పుటేజీలో బాలుడి చిత్రం

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
2
నిజామాబాద్
శనివారం | ఏప్రిల్ 06, 2024 | www.navatelangana.com

టిడిపి ఎస్టీ సెల్ పార్లమెంట్ అధ్యక్షులుగా రాజు నియామకం



నవతెలంగాణ-ఆర్మూర్

తెలుగుదేశం పార్టీ అనుబంధ సంఘం ఎస్టీ సెల్ జిల్లా పార్లమెంట్ అధ్యక్షులుగా పసుల రాజును శుక్రవారం నియమించినట్లు పార్లమెంట్ అధ్యక్షులు దేగాం యాదగౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా పార్టీ అభివృద్ధి కొరకు ఎల్లవేళలా కృషి చేయాలని పార్లమెంట్ అధ్యక్షులు దేగాం యాదగౌడ్ దిశ నిర్దేశం చేశారు.

లయన్స్ ఆధ్వర్యంలో మినీ బస్టాండ్‌ల ఏర్పాటు



నవతెలంగాణ-రెంజల్

లయన్స్ క్లబ్ నిజామాబాద్ వారి ఆధ్వర్యంలో సూర్య భగవాన్ రెంజల్ మండలంలో రద్దీగా ఉన్న ప్రాంతాలను ఎంపిక చేసి రెండు బస్టాండ్ లను ఏర్పాటు చేశారు. తహసీల్దార్ కార్యాలయం ప్రధాన చౌరస్తాలో విద్యార్థిని విద్యార్థులు ఎండలో బస్సుల కోసం నిరీక్షిస్తూ ఉండడంతో అక్కడ మినీ బస్టాండ్ నిర్మాణం చేపట్టారు. వీరన్న గుట్ట అంబేద్కర్ వద్ద మరో బస్టాండ్ నిర్మాణం చేపట్టినట్టు స్థానికులు బుడ్డు (కృష్ణ), వినోద్ తెలిపారు.

కాంగ్రెస్‌లో చేరికలు



కాంగ్రెస్‌లో చేరిన పలువురు

నవతెలంగాణ-ముప్కాల్

ముప్కాల్ మండలం వెంచిర్యాల గ్రామ మాజీ సర్పంచ్ బీఆర్ఎస్ పార్టీ నాయకులు సామ రాజేందర్ తో పాటు నోముల గంగారెడ్డి, రాజారెడ్డి, సామ సాగర్, ముప్కాల్ మాజీ ఎంపీటీసీ సభ్యులు గైని సాయన్న తదితరులు శుక్రవారం రోజు ఉదయం మోర్తాడ్ మండల కేంద్రంలోని ప్రజానిలయంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి పార్లమెంట్ అభ్యర్థి టి.జీవన్ రెడ్డి, బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ముత్యాల సునీల్ కుమార్ రెడ్డిలు పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో ముప్కాల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మగ్గిడి ముత్యం రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా సీనియర్ నాయకులు చిన్నారెడ్డి, ముప్కాల్ తాజా మాజీ సర్పంచ్ కొమ్ముల శ్రీనివాస్, ముస్కు ముత్తెన్న తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

జీవన్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించుకుందాం



కాంగ్రెస్‌లో చేరుతున్న పలువురు బీఆర్ఎస్, బీజేపీ నాయకులు

నవతెలంగాణ-ఏర్గట్ల

ఏర్గట్ల మండలానికి చెందిన ఏర్గట్ల, గుమ్మిర్యాల్, దోంచంద గ్రామాల పలువురు బీఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ పార్టీ లోక్‌సభ అభ్యర్థి జీవన్‌రెడ్డి, పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ ముత్యాల సునీల్ రెడ్డి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీలో చేరారు. చేరిన వారిలో గుమ్మిర్యాల్ మాజీ ఎంపీటీసీ గడ్డం లింగారెడ్డి,సోమ రాజేశ్వర్, దోంచంద మాజీ ఉపసర్పంచ్ ఇప్ప గంగయ్య, బద్దం గంగారెడ్డి, కాటి పెల్లి నారాయణరెడ్డి, బిల్కుల నర్సయ్య, ఏర్గట్ల గ్రామానికి చెందిన మహబూబ్ ఉన్నారు.వీరికి జీవన్ రెడ్డి, సునీల్ రెడ్డి కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ముత్యాల సునీల్ రెడ్డి మాట్లాడుతూ.. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి జీవన్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించుకుందాం అని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పార్టీ మండలాధ్యక్షుడు జీవన్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు శివన్నోళ్ళ శివ కుమార్, నాయకులు గడ్డం జీవన్, వంకాయల రవి, లింగారెడ్డి, వెంకట్ రెడ్డి, ముస్కు మోహన్, మునిరోద్దీన్, తదితరులు పాల్గొన్నారు.

తాగునీటి సమస్యలపై నేడు మీటింగ్

నవతెలంగాణ-రెంజల్

మండుతున్న ఎండలను దృష్టిలో పెట్టుకొని గ్రామాలలో ఎలాంటి తాగునీటి సమస్య తలెత్తకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై చర్చించేఏందుకు ప్రత్యేక సమావేశం నేడు నిర్వహించనున్నట్టు ఎంపీడీవో శంకర్, ఎంపీవో గౌస్ ఉద్దీన్ లు తెలిపారు. నేడు మధ్యాహ్నం రెండు గంటలకు మండల ప్రత్యేక అధికారి, గ్రామాల లో ఉన్న ప్రత్యేక అధికారులు, గ్రామ కార్యదర్శులతో ఈ సమావేశాన్ని ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో ఆయా గ్రామాల కార్యదర్శి పాల్గొని తమ గ్రామంలోని సమస్యలను గురించి వివరించి వాటి పరిష్కారానికి తగిన చర్యలు తీసుకోనున్నట్టుతెలిపారు.

వికలాంగులు సదరం క్యాంపులను సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-రెంజల్

నిజామాబాద్ జిల్లాలో ఈనెల 10,24, తేదీలలో నిర్వహించనున్న సదరం క్యాంపులను వినియోగించుకోవాలని జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి సాయి గౌడ్ సూచించారు. అన్ని అర్హతలు కలిగిన గ్రామీణ ప్రాంతాలలోని వికలాంగులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో ఉదయం 10 గంటల నుంచి ఒంటిగంట వరకు సదరం క్యాంపును నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. ఈ రెండు రోజులకు సంబంధించి 260 స్లాట్లు విడుదల చేసినట్లు ఆయన వెల్లడించారు. వికలాంగులు మీసేవ కేంద్రాల్లో ఈ నెల 6 నుంచి స్లాట్లు బుక్ చేసుకోవాలని ఆయన సూచించారు.

నివాళి అర్పించిన ఎమ్మెల్యే



నివాళి అర్పిస్తున్న ఎమ్మెల్యే వేముల

నవతెలంగాణ-కమ్మర్ పల్లి

భారత దేశ మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రాం జయంతి సందర్భంగా మాజీ మంత్రి, బాల్కొండ నియోజకవర్గం ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి ఘనంగా నివాళులర్పించారు. శుక్రవారం హైదరాబాద్ లోని తన నివాసంలో స్వర్గీయ బాబు జగ్జీవన్ రాం చిత్రపటానికి పూలతో నివాళి అర్పించారు.

సమ సమాజ స్థాపనే జగ్జీవన్‌రామ్ ఆశయం



కంఠేశ్వర్ : బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో..

- కులమత రహిత సమాజానికి కృషి చేద్దాం
- జయంతి వేడుకల్లో పలువురి పిలుపు

నవతెలంగాణ-విలేకరులబృందం

కులమత రహిత సమ సమాజ స్థాపనే బాబు జగ్జీవన్‌రామ్ ఆశయ సాధనమని, ఆయన ఆశయ సాధనకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని పలువురు అభిలాశించారు. భారత మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటాలకు, విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళి అర్పించారు.

కంఠేశ్వర్ : బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఏం జగన్మోహన్ గౌడ్ ఆధ్వర్యంలో వారి చిత్ర పటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. బీహార్‌లోని సామాన్య రైతు కుటుంబంలో జన్మించిన బాబు జగ్జీవన్ రావ్ స్వతంత్ర సమరయోధుడిగా సంఘసంస్కర్తగా రాజకీయవేత్తగా ఆయన దేశానికి సేవలు అందించారని , బడుగు బలహీన వర్గాల కోసం నిరంతరం శ్రమించినటువంటి వ్యక్తి అని "ఆల్ ఇండియా డిప్రెస్ క్లాస్ లీగ్"సంస్థను స్థాపించి దేశంలో సమ సమాజ స్థాపన జరగాలని ఆకాంక్షించినటువంటి మహోన్నతమైన వ్యక్తి అని ఆయన సేవలను కొనియాడారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి వసంతరావు, సురేష్ దొన్పాల్ ,అందిల. దీపక్, అయూబ్, పిల్లి శ్రీకాంత్, మాణిక్ రాజ్, పి వెంకటేష్,ఎర్రం విగ్నేష్, పులి జైపాల్, కిరణ్ కుమార్ గౌడ్ రవికుమార్, కేశవరావు నారాయణ దాస్ తదితరులు పాల్గొన్నారు.

ముప్కాల్ : బాబు జగ్జీవన్ రామ్ 117 వ జయంతి సందర్భంగా ముప్కాల్ మండల కేంద్రంలో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.

ఎడపల్లి : ఎడపల్లి మండలం మంగల్‌పహాడ్‌లో మాజీ ఎంపీటీసీ బుడ్డ విజయలక్ష్మి పోశెట్టి ఆధ్వర్యంలో జయంతి వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో ఇల్లెందుల రంజిత్ గౌడ్, రంగడి రాజు, కర్రెల శ్రీనివాస్, బుడ్డ చిన్న గంగారం, బుడ్డ రవి తదితరులు పాల్గొన్నారు.

జక్రాన్‌పల్లి : మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకల్లో తలారి మరియా సతీష్, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు భోజన్న, దళితసంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

రామారెడ్డి: మండలంలో ఆయా గ్రామాల్లో బాబు జగ్జీవన్ రామ్ విగ్రహంతో పాటు చిత్రపటాలకు పూలమాలవేసి శుక్రవారం నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా పరిషత్ ఫ్లోర్ లీడర్ నా రెడ్డి మోహన్ రెడ్డి, స్థానిక సెక్రటరీ క్రాంతి కుమార్ తో పాటు పలువురు మాట్లాడారు.

కామారెడ్డి: ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో బాబు జగ్జీవాన్ రాం జయంతిని కామారెడ్డి జిల్లా కేంద్రం హరిజనవాడలో నిర్వహించారు. కార్యక్రమంలో మాదిగ రాజకీయ పోరాట సమితి జిల్లా అధ్యక్షులు చిట్యాల సాయన్న రాష్ట్ర ఉపాధ్యక్షులు..ఆర్, బాగయ్య మాదిగ, ఎస్.అజయ్.ఆర్, కార్తీక్.ఆర్, రవి.కే, భారత్.ఎం, గంగయ్య, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

రెంజల్: రెంజల్ మండలం తాడ్‌బిలోలి, నీల గ్రామాల్లో మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ 116వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

సిరికొండ: భారతదేశ స్వాతంత్ర్యం కోసం, కుల రహిత సమాజ నిర్మాణానికి, సామాజిక సమానత్వానికి అలుపెరగని సమరం సాగించిన రాజకీయ, సామాజిక విప్లవ యోధుడు బాబూ జగ్జీవన్ రామ్ అని సత్యశోధక్ ఎడ్యుకేషనల్ సొసైటీ చైర్మన్ ఆర్.నర్సయ్య అన్నారు శుక్రవారంనాడు పాఠశాలలో ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు, భారత తొలి ఉప ప్రధాని, సంఘసంస్కర్త డాక్టర్ బాబూజగ్జీవన్ రామ్ 116వ జయంతి, జాతీయ సమతా దినోత్సవం సందర్భంగా బాబూజగ్జీవన్ రామ్ చిత్రపటానికి సత్యశోధక్ ఎడ్యుకేషనల్ సొసైటీ చైర్మన్ ఆర్.నర్సయ్య పూలమాల వేసి నివాళులు అర్పించారు



కమ్మర్‌పల్లిలో

భీంగల్: పట్టణ కేంద్రంలో మున్సిపల్ కమిషనర్ రామకృష్ణ ఆధ్వర్యంలో శుక్రవారం బాబు జగ్జీవన్ రావు జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీ ఓ గంగ మోహన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో చైర్ పర్సన్ ప్రేమలత సురేందర్, కౌన్సిలర్లు లింగం నాయక్, సతీష్ గౌడ్, నరసయ్య, కో ఆప్షన్ నెంబర్ పర్స నవీన్ మరియు మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు

పిట్లం: మండల కేంద్ర గ్రామపంచాయతీ కార్యాలయంలో జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. అణగారిన సామాజిక వర్గం నుంచి ఉన్నత రాజకీయ పదవులు అధిరోహించిన దళిత సామాజిక వేత్త అని కొనియాడారు.



సిరికొండలోని సత్యశోధక్ పాఠశాలలో..

కమ్మర్‌పల్లి : బాబు జగ్జీవన్ రాం బాటలో ప్రతి ఒక్కరు నడవాలని అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షుడు సుంకరి విజయ్ అన్నారు. మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో జయంతి వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం మండల గౌరవ అధ్యక్షులు పాలెపు నర్సయ్య, నాయకులు పాలెపు కిరణ్, లెక్చరర్ సాయన్న, బాబు రావు, కొంటికంటి నరేందర్, సుభాష్, తదితరులు పాల్గొన్నారు.



రెంజల్‌లో చిత్రపటానికి నివాళజ



రామారెడ్డిలో..



ముప్కాల్‌లో విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి

నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

- క్వింటా ధాన్యంపై రూ.500 బోనస్ ఇవ్వాలని డిమాండ్

నవతెలంగాణ-కామారెడ్డి

వడగండ్ల వానకు పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని సోషలిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియా (యునైటెడ్) కామారెడ్డి జిల్లా కార్యదర్శి బానోత్ రవి డిమాండ్ చేశారు. కామారెడ్డి పట్టణంలో రోడ్లు భవనాల శాఖ అతిథి గృహంలో శుక్రవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా కురిసిన భారీ వడగండ్ల వానకు వరి, మొక్కజొన్న, పెసర తదితర పంటలు నష్టపోయిన రైతులకు ప్రభుత్వం వెంటనే ఒక ఎకరాకు 20వేల చొప్పున అందించాలన్నారు.

పంటలు నష్టపోయిన రైతులను రాష్ట్ర ప్రభుత్వం మండల రెవెన్యూ అధికారులతో పూర్తి విచారణ, సర్వే చేయించి రైతులను ఆదుకోవాలన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికలు చెప్పిన విధంగా ఒక క్వింటాలుకు 500 రూపాయలు బోనస్ ఇవ్వాలని ఈ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామన్నారు. పార్లమెంటు ఎన్నికల్లో ప్రధాన రాజకీయ పార్టీలు నాయకులు ఎన్నికల హడావిడిలో ఉంటే పేద ప్రజలను రైతులను కార్మికులను పట్టించుకునే నాధుడు లేడని ఒకపక్క బోరు బావులు నీటిమట్టం అడుగంటుతుండడంతో మరోపక్క సాగునీరు అందక పంట పొలాలు నేల పాలవుతున్నాయన్నారు. రైతు పెట్టిన పెట్టుబడి వచ్చే ఆర్థిక పరిస్థితి లేదని రైతులు ఆవేదన చెందుతున్నారు అన్నారు. దిక్కుతోచని పరిస్థితుల్లో తెలంగాణ రాష్ట్ర రైతులు ఉన్నారని ఇప్పటికే రైతులు వరి ధాన్యం చేతికి రాక చేసిన పెట్టుబడి అప్పులు తీర్చలేక రైతుల ఆత్మహత్యలు జరుగుతున్నాయని, ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం కళ్లు తెరిచి రైతు ఆత్మహత్యలను ఆపాలని వెంటనే రాష్ట్ర ప్రభుత్వం రైతన్న లను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా రైతన్నలకు మద్దతుగా సోషలిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియా (యునైటెడ్) పార్టీ ఎప్పుడు ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా సహా కార్యదర్శి కమ్మర్ సత్యం, ఏఐడబ్ల్యూటియు కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బుర్క దేవరాజు, ఏఐడబ్ల్యూటియు కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి బొండ్ల రాజు, రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి సీతారాం నాయక్, రామారెడ్డి మండల కార్యదర్శి చాట్ల లింగం, ఏఐడీఎస్ఎఫ్ విద్యార్థి సంఘం జిల్లా కార్యదర్శి రౌతు శ్రీకాంత్, జిల్లా నాయకులు సాయిరాం, మాచారెడ్డి మండల కార్యదర్శి గడ్డమీద శంకర్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న నాయకులు

ట్రైన్ కింద పడి వ్యక్తి ఆత్మహత్య

నవతెలంగాణ-కంఠేశ్వర్

గుర్తుతెలియని ట్రైన్ కింద పడి వ్యక్తి ఆత్మహత్య చేసుకున్నాడని రైల్వే ఎస్సై సాయి రెడ్డి శుక్రవారం తెలిపారు. ఆయన వివరాల ప్రకారం గురువారం రాత్రి డిచ్‌పల్లి-నిజామాబాద్ రైల్వే స్టేషన్ మధ్యలో కిలో మీటర్ 467/8-7 వద్ద గుర్తు తెలియని హిందూ మగ వ్యక్తి వయసు అందజా 45 నుండి 50 సంవత్సారాలు కలవు. అతను గుర్తు తెలియని ట్రైన్ క్రింద పడి ఆత్మహత్య చేసుకున్నట్లు రైల్వే ఎస్సై తెలిపారు. అతని కుడి చేతి పైన శంకర్ అని పచ్చ బొట్టు కలదు. కావున ఎవరైనా ఈ వ్యక్తిని గుర్తుపడితే వెంటనే నిజామాబాద్ రైల్వే ఎస్ఐ సాయిరెడ్డి ని సంప్రదించాలని సూచించారు. ఏదైనా సమాచారం కోసం 8712658591 నెంబర్‌ను సంప్రదించాలని సూచించారు.

ఎంపీపీ ప్రేమ్ నాయక్‌కు పితృవియోగం

- నివాళి అర్పించిన బాజిరెడ్డి గోవర్ధన్



శ్రద్ధాంజలి ఘటిస్తున్న బాజిరెడ్డి గోవర్ధన్

నవతెలంగాణ-నిజామాబాద్ రూరల్

నిజామాబాద్ రూరల్ మండల ఎంపీపీ ప్రేమ్‌నాయక్‌కు తండ్రి తారాచంద్ నాయక్ శుక్రవారం కన్నుమూశారు. వారి కుటుంబాన్ని బీఆర్ఎస్ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్ పరామర్శించి, తారాచంద్ నాయక్ భౌతికకాయానికి శ్రద్ధాంజలి ఘటించారు. కుటుంబానికి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. అనంతరం ఎంపిపి కుటుంబ సభ్యులతో మాట్లాడి ఓదార్చారు. ఆయన వెంట జిల్లా యువ నాయకులు ధర్పల్లి జడ్పిటిసి బాజిరెడ్డి జగన్, మండల వైస్ ఎంపీపీ అన్నం సాయిలు, మండల సర్పంచ్ ఫోరం అధ్యక్షులు అశోక్ ,శ్రీనివాస్ రావు ,కోర్వ దేవేందర్ ,మాజీ ఎంపీటీసీ గంగారాం నాయక్ ,మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు గోపాల్ నాయక్ ,మండల ప్రధాన కార్యదర్శి వసంతరావు ,ప్రకాష్ నాయక్ ,సామ్యా నాయక్ ,తదితరులు ఉన్నారు.

నేడు బీఆర్ఎస్ ఆధ్వర్యంలో రైతుదీక్ష

నవతెలంగాణ-కామారెడ్డి

రైతులు పండించిన పంటలకు మద్దతు ధరపై అదనంగా బోనస్ 500 రూపాయలు కట్టి ఇవ్వాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ అధ్యక్షులు కేసీఆర్ పిలుపు మేరకు శనివారం రైతుదీక్ష చేపట్టనున్నట్టు నాయకులు తెలిపారు. మున్సిపల్ కార్యాలయం ఎదుట రైతులకు మద్దతు నిర్వహించే దీక్షకు మాజీ విప్, పార్టీ కామారెడ్డి నియోజకవర్గ ఇన్‌చార్జి గంపగోవర్ధన్, జిల్లా అధ్యక్షులు ముజిబుద్దీన్ హాజరుకానున్నారని, కావున నాయకులు, కార్యకర్తలు, రైతులు పెద్దఎత్తున హాజరుకావాలని కోరారు.

రైతు, కార్మిక విద్యార్థి, యువజన వ్యతిరేక బీజేపీని ఓడించండి

నవతెలంగాణ-ఆర్మూర్

రైతు కార్మిక విద్యార్థి యువజన వ్యతిరేక బిజెపి పార్టీని ఓడించి దేశాన్ని కాపాడాలని ప్రజలకు సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా సహాయ కార్యదర్శి దాసు పిలుపు ఇచ్చారు. పట్టణంలో ఐఎఫ్‌టియు ఆఫీసులో శుక్రవారం పాత్రికేయుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో దాసు పాల్గొని మాట్లాడుతూ నరేంద్ర మోడీ 10 సంవత్సరాల పరిపాలనలో నిరుద్యోగం, ఆకలి, అసమానతలు, అప్పులు హద్దుదాటినాయని ఆయన అన్నారు. అన్నదాత రైతన్న భూమిని కార్పోరేట్ కంపెనీలకు

కట్ట బెట్టడానికి మూడు రైతు వ్యతిరేక నల్ల చట్టాలను మోడీ సర్కార్ తీసుకొస్తే ఢిల్లీ రైతులు సంవత్సరం ఉద్యమించిన, రైతులను కాల్చి చంపుతోందని ఆయన అన్నారు. కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్లతో కార్మికులకు మోడీ ప్రభుత్వం మరణ శాసనం విధిస్తుందని ఆయన తెలిపారు. ప్రతి సంవత్సరం రెండు కోట్ల కొలువులు, ఉపాధి భద్రత నీళ్ల మూటగా మారిందని ఆయన అన్నారు. దేశాన్ని అప్పుల కొంపగా మార్చి, ప్రజల ఆలోచనలను వక్రమార్గం పట్టించడానికి మతం పేరుతో, రాముడి పేరుతో కుట్ర చేస్తుందని ఆయన తెలిపారు. రాజ్యాంగాన్ని ధ్వంసం చేయడానికి, లౌకిక ప్రజాస్వామ్యక విలువలను పాతర వేయడానికి ప్రయత్నిస్తుందని ఆయన అన్నారు. ప్రశ్నించే వాళ్లను నిర్బంధిస్తూ, భిన్నించే వాళ్లను వేధిస్తూ , సెంటిమెంటు, డబ్బులతో మళ్లీ అధికారం చేపట్టాలని కుట్ర చేస్తుందని ఆయన అన్నారు. దేశభక్తితో ప్రజా సంపదను, హక్కులను, భవిష్యత్తును కాపాడుకోవడానికి పార్లమెంటు ఎన్నికల్లో బిజెపిని ఓడించాలని దాసు ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో న్యూ డెమోక్రసీ సబ్ డివిజన్ కార్యదర్శి సూర్య శివాజీలి, ప్రజా సంఘాల నాయకులు లక్ష్మక్క భానుచందర్, వి పద్మ, ధనలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న దాసు

ప్రచార రథాలను ప్రారంభించిన మాజీ విప్

నవతెలంగాణ-కామారెడ్డి

బిఆర్ఎస్ పార్టీ ప్రచార రథాలను శుక్రవారం బిఆర్ఎస్ పార్టీ కామారెడ్డి నియోజకవర్గ ఇన్చార్జి గంప గోవర్ధన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జహీరాబాద్ పార్లమెంట్ అభ్యర్థి గాలి అనిల్ కుమార్ ప్రచారానికి గాను 5 ప్రచార రథాలను ప్రారంభించినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ కామారెడ్డి నియోజకవర్గ అధికార ప్రతినిధి గైని శ్రీనివాస్ గౌడ్, పట్టణ అధ్యక్షులు జూకంటి ప్రభాకర్ రెడ్డి, కౌన్సిలర్లు పిట్ల వేణుగోపాల్, గెరిగంటి లక్ష్మీనారాయణ, రవితేజ, భాను ప్రసాద్, పధ్వి తదితరులు పాల్గొన్నారు.



ప్రచార రథాన్ని ప్రారంభిస్తున్న మాజీ విప్

నవదంపతులకు ఎమ్మెల్యే ఆశీర్వాదం

నవతెలంగాణ-మద్నూర్

మద్నూర్ మండల కేంద్రంలోని మైథిలి ఫంక్షన్ హాల్ లో శుక్రవారం నాడు జరిగిన పెండ్లి వేడుకలకు జుక్కల్ ఎమ్మెల్యే లక్ష్మి కాంతారావు హాజరై నూతన వధూవరులకు అక్షింతలు వేసి ఆశీర్వదించారు. ఎమ్మెల్యేకు బొగ్గుల వార్ పరివార్ పెండ్లి కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలియజేశారు.


పెళ్లివేడుకలో పాల్గొన్న ఎమ్మెల్యే

నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-పిట్లం

మండల కేంద్రంలోని సిటీ ఫంక్షన్ హాల్ లో శుక్రవారం పెద్ద కొడప్‌గల్‌కు బోడి రాముల కుమారుడి వివాహ వేడుకలలో స్థానిక ఎమ్మెల్యే లక్ష్మీ కాంతారావు పాల్గొని నూతన వధూవరుల ఆశీర్వదించారు.


నూతన దంపతులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే

గెలుపులో భాగస్వాములవ్వాలి

- కాంగ్రెస్ పథకాలు ఇంటింటా ప్రచారం చేయాలి
- పార్టీ మండల అధ్యక్షులతో ఎమ్మెల్యే లక్ష్మికాంత్‌రావు

నవతెలంగాణ-జుక్కల్

కాంగ్రెస్ అభ్యర్థి గెలుపులో మండల అధ్యక్షులు భాగస్వాములు అవ్వాలని ఎమ్మెలే తోట లక్ష్మీకాంతారావ్ అన్నారు. జుక్కల్ క్యాంప్ కార్యాలయంలో నియోజక వర్గం లోని నిజాంసాగర్, పిట్లం, పెద్ద కొడప్ గల్, బిచ్కుంద , జుక్కల్ , మద్నూర్, డొంగ్లీ మండలాలకు నూతనంగా కాంగ్రెస్ మండల అధ్యక్షులతో శుక్రవారం సమావేశం నిర్వహించారు. ముందుగా వారిని సన్మానించారు. అనంతరం జర్గబోయే పార్లమెంట్ ఎన్నికల దృశ్య జహిరాబాద్ పార్లమెంట్ స్థానం ఎంపి అభ్యర్థి సురేష్ షెట్కార్ గెలుపునకు అందరం కలిసి కృషి చేయాలని అన్నారు. ఎప్పుడు ప్రజల మధ్యలో ఉంటు వారి సమస్యలను గుర్తించి, క్షేత్రస్థాయిలోకి వెళ్లి వాటిని పరి ష్కారం చేయాలని సూచించారు. మీతో పరిష్కారం కానీ యెడల నాకు డైరెక్ట్ గా అప్రోచ్ కావాలని తెలిపారు. గ్రామాలలో తిరుగుతు కాంగ్రెస్ పార్టీ రాష్ట్రప్రభుత్వం అమలు చేస్తున్న ఆరు గ్యారంటి పథకాలను ఓటర్లకు వివరించాలని తెలిపారు. కాంగ్రెస్ కార్యకర్తల గుర్తించి వారితో కలిసి వారి సహకారంతో ఎన్నికలకు వెళ్దామని, ఎంపి అభ్యర్థికి నియోజకవర్గం నుండి భారీ మేజార్టీ ఇవ్వాలని సూచించారు. అందరి సహయ సహకారాలతో గెలుపునకు కృషి చేయాలని సూచించార. ఈ కార్యక్రమంలో జుక్కల్ నియోజక వర్గం లోని మండల పార్టీ అద్యక్షుడు సంజీవ్ పటేల్, బిచ్కుంద గంగధర్, నిజాం సాగర్ మల్లికార్జున్, మద్నూర్ సాయులు తో పాటు పెద్ద కొడప్ గల్, డొంగ్లీ, పిట్లం మండలాల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.


సన్మానించిన ఎమ్మెల్యే

మురుగు కాలువలు శుభ్రం

- పేరుకు పోతున్న మురుగు కథనానికి స్పందన


మురుగు కాలువలను శుభ్రం చేస్తున్న కార్మికులు

నవతెలంగాణ-బిచ్కుంద

మండల కేంద్రంలో కొన్ని వార్డుల్లో గత నెల రోజులుగా మురుగు కాలువలు తీయకపోవడంతో ప్రజలు దుర్గంధంతో, దోమలతో వ్యాధుల బారిన పడి ఇబ్బంది పడుతున్నారు. శుక్రవారం ప్రచురించిన "పేరుకుపోతున్న మురుగు" కథనానికి స్పందించిన బిచ్కుంద ప్రత్యేక అధికారి తహసీల్దార్ సురేష్ స్పందించి వెంటనే పారిశుధ్య సిబ్బందిని పంపించి మురికి కాలువలు శుభ్రం చేయించారు. అనంతరం దుర్గంధం వ్యాప్తి చెందకుండా బ్లీచింగ్ పౌడర్ చల్లారు. గ్రామంలోని వార్డులలో వారానికి ఒకసారి మురుగు కాలువలు తీయించడం జరుగుతుందని తెలిపారు. ప్రజలు వార్డులలో ఉన్న సమస్యలు గ్రామపంచాయతీ అధికారులకు సమాచారం అందించాలని వెంటనే పరిష్కరించడం జరిగిందని అన్నారు.

కాలేజీల ప్రచారం..



నవతెలంగాణ-సదాశివనగర్

సదాశివనగర్ మండలంలోని ప్రతి గ్రామంలో పలు ప్రయివేటు కాలేజీల బ్యానర్‌లు వెలిశాయి. ప్రస్తుతం పది, ఇంటర్ పరీక్షలు పూర్తయినందున, ఇంటర్, డిగ్రీ కాలేజీలు తమ కాలేజీల్లో అడ్మిషన్‌లు పెంచుకునేందుకు గ్రామాల్లో ఎక్కడికక్కడ ప్రధాన కూడళ్ల వద్ద బ్యానర్‌లు ఏర్పాటు చేస్తున్నారు. తమ కాలేజీల్లో చేర్పించాలని, తక్కువ ఫీజుకే అడ్మిషన్‌లు కల్పిస్తామని ప్రచారం చేస్తుండటం గమనార్హం.

బసవేశ్వర విగ్రహావిష్కరణ వాల్‌పోస్టర్ ఆవిష్కరణ


వాల్‌పోస్టర్ ఆవిష్కరిస్తున్న బీబీపాటిల్

నవతెలంగాణ-జుక్కల్

బసవేశ్వర్ విగ్రహా విష్కరణ వాల్‌పోస్టర్‌లను లోకసభ అభ్యర్థి బీబీపాటిల్ శుక్రవారం ఆవిష్కరించారు. మండలంలోని లొంగన్ గ్రామములో బసవేశ్వర విగ్రహ ప్రారంభోత్సవం ఈనెల 12వ తేదీన నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ వేడుకకు ఆహ్వానించారు. ఈ బసవేశ్వర విగ్రహ ప్రారంభోత్సవానికి వీరశైవ లింగాయత్ సోదరులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

బీజేపీ, బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరికలు


కాంగ్రెస్‌లో చేరిన పలువురు

నవతెలంగాణ-డిచ్‌పల్లి

కాంగ్రెస్ పార్టీ నిజామాబాద్ లోక్ సభ అభ్యర్థి జీవన్‌రెడ్డి, మాజీ మంత్రి మండవ వెంకటేశ్వరరావు, రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతి రెడ్డి సమక్షంలో బీజేపీ, బీఆర్ఎస్ పార్టీ నుంచి పలువురు నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో శుక్రవారం చేరారు. డిచ్‌పల్లి మండలంలోని రాంపూర్ డి, రాంపూర్ తండా కు చెందిన పలువురు కాంగ్రెస్ పార్టీ మండల కార్యదర్శి లచ్చమోల్లా దత్తద్రి, విజయ్, సహకార సొసైటీ చైర్మన్ తరచంద్ నాయక్ ల అద్వర్యంలో బిజెపి, బిఅర్ఎస్ నుండి కాంగ్రెస్ పార్టీ లో శుక్రవారం చేరారు. చేరిన వారందరికీ కాంగ్రెస్ పార్టీ కండువా వేసి పార్టీలోకి అహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామం, తండా కు చెందిన బిజెపి, బిఆర్ఎస్ పార్టీ ల నాయకులు, కార్యకర్తలు స్వచ్ఛందంగా చేరడం అభినందనీయమని అన్నారు. త్వరలో జరగనున్న పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి జీవన్ రెడ్డి గెలుపు కోసం కషి చేయాలని వారందరికీ సూచించారు. గ్రామంలో ఏలాంటి అబివద్ది కావాలన్న తమవంతుగా పాటు పడతానని హామీఇచ్చారు.

రైతుదీక్షను విజయవంతం చేయండి

నవతెలంగాణ-దోమకొండ

కామారెడ్డి జిల్లా కేంద్రం లోని మున్సిపల్ కార్యాలయం వద్ద బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు ముజిభోదిన్, మాజీ ప్రభుత్వ విప్ గంపగోవర్ధన్ ఆధ్వర్యంలో చేపట్టే రైతు దీక్షకు మద్దతుగా నేడు చేపట్టనున్న రైతు దీక్షను జయప్రదం చేయాలని బీఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షులు మధుసూదన్ రావు శుక్రవారం ఓ ప్రకటనలో కోరారు.

ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ జయంతి



నిజామాబాద్ సిటీ: విగ్రహానికి పూలమాలు వేసిన నాయకులు


కంఠేశ్వర్‌లో...

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

నగరంలోని రైల్వే కమాన్ వద్ద గల జగ్జీవన్ రామ్ విగ్రహానికి మాల మహానాడు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎడ్ల నాగరాజు, జిల్లా అధ్యక్షుడు ఆనంపల్లి ఎల్లయ్య పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ స్వతంత్ర ఉద్యమంలో పాల్గొన్నారన్నారు. ఆయన భారత దేశ ఉప ప్రధానిగా, వివిధ మంత్రి పదవులలో కొనసాగారని తెలిపారు. జిల్లా కార్యదర్శి నంది వినయ్ కుమార్, కోశాధికారి నీలగిరి రాజు, ఉపాధ్యక్షులు భత్తుల కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో..

నవీపేట్ :భారత ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ జయంతిని ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు మణికోళ్ల గంగాధర్ మాట్లాడుతూ.. బాబు జగ్జీవన్ రామ్ గొప్ప పరిపాలన దక్షకుడని పార్లమెంట్‌లో అత్యున్నత పదవులు పొంది ఆ పదవులకే వన్నె తెచ్చిన గొప్ప నేత అని 50 సంవత్సరాలు రాజకీయ చరిత్రలో ఓటమి ఎరుగని నేతగా దళితుల అభ్యున్నతి కోసం పార్లమెంటులో రిజర్వేషన్ చట్టాన్ని అమలుపరిచిన మహనీయుడని అన్నారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు సంతోష్, జ్యోతి, మహిపాల్, వినోద్, గంగాధర్, ప్రేమలత తదితరులు పాల్గొన్నారు.

కంఠేశ్వర్ : నగరంలో పాముల బస్తి చౌరస్తాలో గల బాబు జగ్జీవన్ రావ్ విగ్రహానికి ఇండ్ల స్థలాల సాధన కమిటీ అధ్యక్షులు ధ్యారంగులా కృష్ణ, ఐఎన్‌టిపిసి జిల్లా ప్రధాన కార్యదర్శి మల్యాల గోవర్ధన్ ఆధ్వర్యంలో పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మల్యాల గోవర్ధన్ మాట్లాడుతూ.. దళితులు సామాజిక వివక్షతకు గురవుతున్న తరుణంలో స్వాతంత్ర ఉద్యమ సమరయోధులుగా భారత ఉప ప్రధానిగా బాబు జగ్జీవన్ రామ్ దళిత కుటుంబంలో పుట్టి రాజకీయంగా ఎదగటం దళిత అనగారిన వర్గాలకు ఆదర్శనీయమని అన్నారు. కార్యక్రమంలో అమర్ సింగ్ రాజు, లత, కల్పన, రామచందర్, కొమురయ్య, సాయి తదితరులు పాల్గొన్నారు.

నిజామాబాద్‌సిటీ : (ఫోటో) తెలుగుదేశం పార్టీ నిజామాబాద్ పార్లమెంట్ అధ్యక్షులు దేగాం యాదగౌడ్ ఆధ్వర్యంలో పార్టీ కార్యాలయంలో బాబు జగ్జీవన్ రావు జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు మాట్లాడుతూ.. స్వాతంత్ర్య సమర యోధుడు, సంఘ సంస్కర్త, రాజకీయవేత్త, బీహార్లోని వెనుకబడిన వర్గాలనుంచి వచ్చి అతను బాబూజీగా ప్రసిద్ధుడు అయ్యారని అన్నారు. కార్యక్రమంలో అర్బన్ ఇంఛార్జి వినోద్ కుమార్, పట్టణ అధ్యక్షులు అంబిక సత్యనారాయణ, పార్లమెంటు జనరల్ సెక్రెటరీ రెంజర్ల సురేష్, బోధన్ పట్టణ అధ్యక్షులు భాస్కరరావు, అనుబంధ సంఘ అధ్యక్షులు బొబ్బ నరసింహ రావు, శ్రీనివాస్ బాబు, పసుల రాజు, అర్బన్ జనరల్ సెక్రెటరీ శంకర్ ముదిరాజ్, నవతె నర్సయ్య, ఉపాధ్యక్షులు అశోక ఆర్సపల్లీ, వేముల నాగేశ్వరరావు, ఆర్గనైజింగ్ సెక్రటరీ గంగోనే రాజేశ్వర్, రాజేశ్వర్ గుప్తా, రామకృష్ణారెడ్డి, డేగల రమణ, ఇప్పలపల్లి విష్ణు తదితరులు పాల్గొన్నారు.

బోధన్ : పట్టణంలోని శక్కర్ నగర్ చౌరస్తాలో దళిత సంఘాల ఆధ్వర్యంలో బాబు జగ్జీవన్ రామ్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మున్సిపల్ చైర్మన్ తూము పద్మావతి బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. బాబు జగ్జీవన్ రామ్ ఆశయాలను సాధించేలా ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు. ఆయన చూపించిన మార్గం అందరికీ ఉపయోగమన్నారు. కార్యక్రమంలో నాయకులు అద్దంకి లింగయ్య, డప్పుల చంద్రయ్య, కౌన్సిలర్ శరత్‌రెడ్డి, బెంజర్ గంగారం, సింది శంకర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు గంగ శంకర్, పాషా మొహీనుద్దీన్, దాము, ఎమ్మార్పీఎస్ నాయకులు సుధాకర్, న్యాయవాది డాక్టర్ సమ్మయ్య, అంబెడ్కర్ సంఘం నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ ప్రభుత్వ లెక్చరర్ల ఆధ్వర్యంలో..

ధర్పల్లి : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ లెక్చరర్ల జిల్లా సంఘం ఆధ్వర్యంలో డిఐఈఓ కార్యాలయం రవికుమార్ ఆధ్వర్యంలో బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమములో ప్రిన్సిపాల్, సంఘం అధ్యక్షుడు చిరంజీవులు, రాజీముద్దీన్, నారాయణ, మామిడి విట్టల్, బండారి భాస్కర్, రాష్ట్ర కార్యదర్శి పైసా వినోద్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

నిజామాబాద్‌సిటీ : నగరంలో రైల్వే కమాన్ వద్దగల సిపిఐ ఆధ్వర్యంలో బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి పి.సుధాకర్ మాట్లాడుతూ.. 1908 ఏప్రిల్ 5న బీహార్ రాష్ట్రంలో జన్మించిన డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ భారతదేశ స్వాతంత్రోద్యమంలో పాల్గొనడం జరిగినదని, 1935లో అంటరానివారికి సమానత్వం కోసం ఆల్ ఇండియా డిప్రెస్ట్ క్లాసిక్ లీగ్ స్థాపనలో కీలక పాత్ర పోషించారని, ఆయన జీవితకాలంలో భారతదేశ రాజకీయాల్లో వివిధ మంత్రి శాఖలలో 30 సంవత్సరాల పాటు కొనసాగించారని ఆయన గుర్తు చేశారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా నాయకులు వై.ఓమయ్య, కె.రాజన్న, పి.రంజిత్, బి.రఘురాం, రాధాకుమార్, పి.హనుమాన్లు, నర్సింగరావు, సాయి తేజ, రజాక్ తదితరులు పాల్గొన్నారు.

బాల్కొండ : హైదరాబాద్‌లో మాజీ మంత్రి బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి తన నివాసంలో బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. బాబు జగ్జీవన్ రామ్ స్వాతంత్ర్య సమర యోధుడిగా, సంఘ సంస్కర్తగా, రాజకీయవేత్తగా, దళితజనోద్ధారకుడు, వెనుకబడిన వర్గాల అభ్యున్నతి కోసం అనునిత్యం పోరాడిన యోధుడని కొనియాడారు.

కంఠేశ్వర్ : నగరంలోని కంఠేశ్వర్ కమాన్ వద్ద గల బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి ఇందూర్ అన్ ఎంప్లాయ్ అసోసియేషన్ అధ్యక్షుడు తర్ల కీర్తికుమార్ పూలమాలవేసి ఘన నివాళులర్పించారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి ధర్మారం అవిన్, జాయింట్ సెక్రెటరీ అనిల్, సలహాదారులు సందీప్, నగర అధ్యక్షుడు రమేష్, కాంబ్లీ ప్రధాన కార్యదర్శి ప్రశాంత్, కార్యవర్గ సభ్యులు కపిల్, సాయి, జాదవ్, రవి, ప్రసాద్, పాల్గొన్నారు.

ఎంప్లాయిస్ జేఏసీ ఆధ్వర్యంలో..

కంఠేశ్వర్ : ఎంప్లాయిస్ జేఏసీ ఆధ్వర్యంలో జిల్లా చైర్మన్ అలుక కిషన్ అధ్యక్షతన అణగారిన వర్గాల అభ్యుదయనికి అలుపెరుగని కృషిచేసిన సంఘసంస్కర్త, మాజీ ఉప ప్రధానమంత్రి వర్యులు బాబు జగ్జీవన్ రామ్ జయంతిని పురస్కరించుకుని, నగరంలో రైల్వే కమాన్ ఆవరణలో గల, బాబు జగ్జీవన్ విగ్రహానికి పూల మాలవేసి నివాళులు అర్పించారు.

నిజామాబాద్ సిటీ :బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి ఎంఎస్పి జిల్లా అధ్యక్షులు, అర్బన్ నియోజకవర్గ ఇన్చార్జీ సరికెల పోశెట్టి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు బాబు జగ్జీవన్ రామ్ బాటలో ప్రతి ఒక్కరు నడుచుకోవలని అన్నారు. ఈ కార్యక్రమంలో మహాజన్ టౌన్, ఎంఆర్పిఎస్ అధక్షలు మహేష్, జిల్లా ఉపధ్యక్షలు రోడ ప్రవీణ్, మాదిగ నాగరం బస్తీ అధ్యక్షులు సీలం యాదగిరి, మాదిగ మహిళా సమాఖ్య నాయకులు యమున, మాదిగ గొనె మారుతి, అకరం రమేష్ తదితరులు పాల్గొన్నారు.

మద్నూర్ : బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శుక్రవారం నాడు ఆయన చిత్రపటానికి నివాళు అర్పించి ఘనంగా నిర్వహించారు. వేడుకల్లో ధరాస్ సాయిలు, సంగమేశ్వర్ పట్వాల రమేష్, గడ్డం లక్ష్మణ్, సంతోష్ పటేల్, రచ్చ కుశాల్, సచిన్ బాబు, యాదవ్ రవి, బండి గోవి, కర్ల సాయిలు, తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా మండల ప్రభుత్వ కార్యాలయాల్లో అధికారికంగా జయంతి వేడుకలు నిర్వహించారు. ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించిన వేడుకల్లో ఎంపీడీవోతో పాటు సిబ్బంది నివాళి అర్పించారు.

ఆలోచన విధానాలు ఆదర్శంగా తీసుకోవాలి

కంఠేశ్వర్ : బాబు జగ్జీవన్ రామ్ ఆలోచన విధానాలను యువకులు ఆదర్శంగా తీసుకోవాలని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మానాల మోహన్ రెడ్డి పిలుపునిచ్చారు. ఈ మేరకు శుక్రవారం కాంగ్రెస్ భవన్ నందు జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మరియు రాష్ట్ర కోపరేటివ్ యూనియన్ లిమిటెడ్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో దేశ మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్ల అర్పించారు. ఈ కార్యక్రమంలో పీసీసీ ఉపాధ్యక్షులు రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హంధాన్, నగర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు కేశవేణు, కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు ముప్పగంగారెడ్డి, జిల్లా ఎన్ఎస్యుఐ అధ్యక్షులు వేణు రాజ్ ,జిల్లా సేవదల్ అధ్యక్షులు సంతోష్, జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు అంతిరెడ్డి రాజారెడ్డి,జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి గంగారెడ్డి,నగర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు రేవతి, నగర ఎస్సీ సెల్ అధ్యక్షులు వినయ్ ,విజయ్ పల్ రెడ్డి,మాజీ మేయర్ సుజాత ,మహిళా కాంగ్రెస్ నాయకులు గాజుల సుజాత, మలైకా బేగం, మాజీ కార్పొరేటర్ నరేందర్ గౌడ్, ప్రమోద్ తదితరులు పాల్గొన్నారు.

ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి

బోధన్ : భారత మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని బోధన్ ఎంపీపీ బుద్దే సావిత్రి అన్నారు. శుక్రవారం సాలూర మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన బాబు జగ్జీవన్ రామ్ 116వ జయంతి వేడుకల్లో ఆమె పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో పీఆర్టీయు జిల్లా నాయకులు ఇల్తెపు శంకర్ ,గ్రామ పెద్దలు బుద్దే రాజేశ్వర్, వెంకటి పటేల్, అల్లె రమేష్, ప్రజ్ఞశ్రీ విద్యాసంస్థల అధినేత రాజు, ఖదీర్, కేజీ గంగారం, స్వామి గౌడ్, సింగడి పాండు, సాలెన్ రాజేందర్ ,ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు లింబూరి లక్ష్మణ్, గ్రామ నాయకులు చంటి ,సుభాష్, రాజు,రవి, సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.


నవీపేట్‌లో...

పోతంగల్ : మండలం లోని చైతన్య నగర్ గ్రామంలో బాబు జగ్జీవన్ రామ్ 117 వ జయంతి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎం. ఆర్. పి. ఎస్. గ్రామ అధ్యక్షులు నక్కేవార్, ఉపాధ్యక్షులు సి.హెచ్. మరుతి మరియు గ్రామస్థులు పాల్గొన్నారు .

జుక్కల్: కులరహిత సమాజం కోసం పాటుపడిన మహనేత బాబు జగ్జీవన్ రామ్ అని జుక్కల్ మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ వినోద్ అన్నారు. శుక్రవారం నాడు మండలంలోని ఎమ్మెలే క్యాంపు కార్యాలయంలో మాజీ ఉప ప్రదానీ బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలను కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. ముందుగా బాబు జగ్జీవన్ రామ్ చిత్ర పటానికి పూల మాలవేసి నివాళ్లు అర్పించారు.


బోధన్‌లో...


ధర్పల్లిలో...


పోతంగల్‌లో...

నవతెలంగాణ
నిజామాబాద్
శనివారం | ఏప్రిల్ 06, 2024 | www.navatelangana.com

హనుమాన్ మాలదారుల సెల్ ఫోన్లు చోరీ



నవతెలంగాణ-ఆర్మూర్

మున్సిపల్ పరిధిలోని కోట ఆర్మూర్ హనుమాన్ ఆలయంలో గురువారం అర్ధరాత్రి హనుమాన్ మాలధారుల ఐదుగురి సెల్ ఫోన్ల చోరీ జరిగింది. హనుమాన్ మాలధారుల గణేష్, నవీన్, రాజన్న, విక్కీ, నాగార్జున తదితరుల మొబైల్ ఫోన్లు చోరీ జరిగినట్టు మాలధారుల శుక్రవారం పట్టణ పోలీస్ స్టేషన్ యందు ఫిర్యాదు చేసినారు.

రైతులు అప్రమత్తంగా ఉండాలి

- ఎస్సై కొండా విజయ్



నవతెలంగాణ-రామారెడ్డి

పంట పొలాల వద్ద ట్రాన్స్‌ఫార్మర్‌లు, మోటార్ల నుంచి రాగి వైర్లు కొందరు వ్యక్తులు ముఠాగా ఏర్పడి దొంగిలిస్తున్నారని రైతులు అప్రమత్తంగా ఉండాలని శుక్రవారం ఎస్సై కొండ విజయ్ రైతులకు సూచించారు. పంట పొలాల వద్ద ఎవరైనా అనుమానస్పదంగా కనిపిస్తే తక్షణమే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. అదే విధంగా వడ్ల కాంటా చేసి బస్తాలు దొంగిలించే అవకాశం సైతం ఉందని, కావున రైతులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

కాంగ్రెస్ హాయంలోనే లింగాయత్‌ల సంక్షేమం



సీఎం, ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థి చిత్రపటాలకు పాలాభిషేకం

నవతెలంగాణ-మద్నూర్

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ హాయంలోనే లింగాయత్ సమాజానికి డిమాండ్ల పరిష్కారానికి కృషి చేస్తున్నట్లు హావల్గావ్ గ్రామ లింగాయత్ సమాజ్ పెద్దలు, యువకులు పేర్కొన్నారు. లింగాయత్ సమాజ్ ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి అలాగే గతంలో ఎంపీగా ఉన్నప్పుడు లింగాయత్ సమాజాన్ని ఓసి నుండి బీసీలోకి మార్చడానికి ప్రత్యేక కృషి చేసిన ప్రస్తుత జహీరాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సురేష్ షెట్కార్ చిత్రపటానికి జుక్కల్ ఎమ్మెల్యే తోటా లక్ష్మి కాంతారావు చిత్రపటాలకు ఘనంగా పాలాభిషేకం నిర్వహించారు. కాంగ్రెస్ ప్రభుత్వం లింగాయత్‌ల అభివృద్ధికి ఎంతో కృషి చేస్తుందని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అవలాగావ్ లింగాయత్ సమాజ్ గ్రామ పెద్దలు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి



కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న దృశ్యం

నవతెలంగాణ-ఎడపల్లి

ప్రభుత్వం రైతుల శ్రేయస్సును కోరుతూ ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను వినియోగించుకోవాని ఎడపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షులు పోల మల్కారెడ్డి సూచించారు. ఎడపల్లి మండలం మంగళ్ పహాడ్ గ్రామంలో ఎడపల్లి సహకార సంఘం ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. సహకార సంఘ కార్యదర్శి రాజారాం, ఎంపీటీసీ సభ్యురాలు అర్వాల వనజ, నాగరాజు, సంగం డైరెక్టర్ చేపూర్ నగేష్ గౌడ్‌లు ప్రారంభించారు. కార్యక్రమంలో వనజ, నాగరాజ్, సహకార సంఘ డైరెక్టర్ నగేష్ గౌడ్, వీడీసీ కోశాధికారి గూప గంగాధర్, తాజా మాజీ ఉప సర్పంచ్ కుంట శ్రీనివాస్, వడ్ల గంగరాజు, చెప్పూర్ గంగాధర్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, రంజిత్ గౌడ్, కర్ధం రాజేందర్, కర్ధం నరేందర్, పొన్నాలరాజు, సహకార సంఘ సిబ్బంది ప్రభాకర్ గౌడ్, బేగరి సాయిలు, సేల్స్ మెన్ శ్రీనివాస్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

భగీరథ పైప్ లైన్ ధ్వంసం చేసిన దుండగులు



నవతెలంగాణ-రామారెడ్డి

మండలంలోని పోసానిపేట గ్రామ పరిధిలో శుక్రవారం గ్రామానికి సరఫరా చేసే మిషన్ భగీరథ పైపులైను గుర్తు తెలియని వ్యక్తులు ధ్వంసం చేసినట్లు గ్రామస్తులు తెలిపారు. అంతకుముందు కూడా ధ్వంసం చేశారని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు. మిషన్ భగీరథ సిబ్బంది స్పందించి మరమ్మత్తు చేపట్టినట్లు గ్రామస్తులు తెలిపారు. ధ్వంసం చేసే వ్యక్తులను వెంటనే పట్టుకొని చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అధికారులను గ్రామస్తులు కోరుతున్నారు.

ఈనెల 10, 24న సదరం క్యాంప్

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

ఈనెల 10న, 24న సదరం క్యాంప్ నిర్వహించనున్నట్టు డీఆర్‌డీఏ సాయాగౌడ్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. లబ్దిదారుడు సదరం క్యాంపుకు హాజరయ్యే సమయంలో సంబంధిత ఎక్స్ రే, ఎంఆర్, సిటీ స్కాన్, మెడికల్ రిపోర్టులు, వినికిడి లోపం గల వారు బీరా టెస్ట్ రిపోర్టులు తప్పని సరిగా తీసుకురావాలని సూచించారు. లేకుంటే డాక్టర్‌లు అసెస్‌మెట్ చేయని తెలిపారు. లబ్దిదారునితో పాటు ఒక వ్యక్తికి మాత్రమే ప్రవేశం కలదు అని, సదరం సర్టిఫికేట్ రెన్యూవల్ వున్న వారు ఓల్డ్ సదరం సర్టిఫికేట్‌తో పాటుగా సంబంధిత మెడికల్ రిపోర్టులు తప్పనిసరిగా తీసుకురావాలని సూచించారు. సదరం సర్టిఫికేట్ గడువు ముగిసిన లబ్దిదారులు త్వరగా రెన్యూవల్ చేసుకోగలరు అని, లేని యెడల మీ ఆసరా ఫించన్ నిలిచిపోనున్నట్టు తెలిపారు. ఈ సదరం క్యాంప్ ఈనెల 10న, 24న ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి (జిజిహెచ్) లో ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు నిర్వహించనున్నట్టు తెలిపారు. నేటి నుంచి మీ సేవ కేంద్రం లో స్లాట్ బుక్ చేసుకోవాలని, స్లాట్ బుక్ చేసుకున్న వారికి మీ సేవ కేంద్రం లో అందించిన రసీదులో చూపించిన స్థలం తేదీ న హాజరు కావాల్సి ఉంటుందని పేర్కొన్నారు.

సామాజిక న్యాయం కోసం జగ్జీవన్ రామ్ ఎనలేని కృషి

- జయంతి వేడుకల్లో కలెక్టర్‌లు



నిజామాబాద్‌లో నివాళి అర్పిస్తున్న కలెక్టర్, అధికారులు



కామారెడ్డిలో..

నవతెలంగాణ-కామారెడ్డి/కంఠేశ్వర్

అణగారిన వర్గాల అభివృద్ధికి కృషి చేసిన మహానీయుడు బాబు జగ్జీవన్ రామ్ అని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. కామారెడ్డి కలెక్టర్ కార్యాలయం ఆవరణలో బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలను ఎస్సీ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. ఈ వేడుకలకు జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ముఖ్య అతిథిగా హాజరై దేశ మాజీ ఉప ప్రధాన డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో సామాజిక న్యాయం కోసం కృషి చేశారని కొనియాడారు. అంటరానితనం, కుల వివక్ష నిర్మూలన కోసం పోరాటం చేశాడని తెలిపారు. భారత దేశ మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ ఆశయాల సాధన కోసం కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ చంద్రమోహన్, జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి అధికారిని రజిత, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ దయానంద్, జిల్లా పౌరసరఫరాల అధికారి మల్లికార్జున బాబు, నోడల్ ఆఫీసర్ వెంకటేశ్వర్లు, అధికారులు వెంకట్ రెడ్డి, దేవేందర్, నాగరాజు, కిష్టయ్య, శివకుమార్ పాల్గొన్నారు.

కంఠేశ్వర్ : దేశ మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు ఘనంగా నివాళులర్పించారు. జిల్లా సాంఘిక సంక్షేమ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో జయంతి వేడుకలు జరిగాయి. ఎలక్షన్ కోడ్ అమలులో ఉన్నందున ఎన్నికల నియమావళిని అనుసరిస్తూ జయంతి వేడుకలను నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, జిల్లా కేంద్రంలోని కంఠేశ్వర్ కమాన్ వద్ద గల జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాల వేసి నివాళు అర్పించారు. అనంతరం పాత అంబేడ్కర్ భవన్ లో జరిగిన కార్యక్రమానికి జ్యోతి ప్రజ్వలన చేశారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అంకిత్, నగర పాలక సంస్థ కమిషనర్ ఎం. మకరందు, నిజామాబాద్ ఆర్డీఓ రాజేంద్రకుమార్, ఏసీపీ రాజా వెంకట్ రెడ్డి, జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి అధికారిణి శశికళ, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ రమేష్, వివిధ శాఖల అధికారులు, ఆయా సంఘాల ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, హాజరై డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్‌కు శ్రద్ధాంజలి ఘటించారు.

ప్రయాణికులు ఎక్కువ బస్సులు తక్కువ

- మద్నూర్ పాత బస్టాండులో ప్రయాణికులతో బస్సు ఫుల్
- ట్రిప్పులు పెంచాలని విన్నపాలు

నవతెలంగాణ-మద్నూర్



బస్సులో నిలబడి వెళ్లేందుకు సైతం ఖాళీ లేకపోవడంతో ఆగిపోయిన మహిళలు

తెలంగాణ రాష్ట్రానికి పూర్తిగా సరిహద్దులు గల మద్నూర్ మండల ప్రయాణికులకు బస్సు ప్రయాణాలు ఇబ్బందికరంగా కొనసాగుతున్నాయి. ప్రయాణికులు ఎక్కువ బస్సులు నడిచేవి తక్కువ. మద్నూరు పాత బస్టాండ్ ఎప్పుడు చూసినా ప్రయాణికులతో కళకళలాడు తుంది. బస్సుల కోసం ప్రయాణికులు గంటల తరబడి ఎదురు చూడవలసిన దుస్థితి నెలకొంది. బాన్సువాడ డిపో బస్సులు మద్నూర్ మండల కేంద్రం మీదుగా మహారాష్ట్ర దేగ్లూర్ పట్టణానికి నడిపిస్తున్నారు. అలాంటి బస్సుల్లో ప్రయాణికులు మహారాష్ట్ర లోని దెగ్లూరు పట్టణం నుండి దాదాపు సీట్ల భర్తీతో రావడం మద్నూర్ బస్టాండులో ప్రయాణికులకు బస్సు ప్రయాణం సీట్లు దొరకడం లేదు. నిలబడి వెళ్లాలన్న కూడా ప్రయాణికులు బస్సుల్లో పట్టని దుస్థితి నెలకొంది. రాష్ట్ర సరిహద్దు ప్రాంతం అయినందున ప్రయాణికులు మద్నూర్ మండల కేంద్రానికి అత్యధికంగా వస్తుంటారు. రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ బస్సు ట్రిప్పులను పెంచవలసిన అవసరం ఎంతైనా ఉంది. ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కొనసాగి స్తోంది. ఇలాంటి స్కీం మూలంగా మహిళలు అత్యధికంగా బస్సు ప్రయాణాలకు మొగ్గు చూపుతు న్నారు. ప్రజల కోసం ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం సౌకర్యం కల్పించినప్పటికీ బస్సు ట్రిప్పులు పెంచాలని ప్రయాణికులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

భూసార పరీక్షలు, కార్బన్ వాడకంపై అవగాహన

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి



అవగాహన కల్పిస్తున్న ప్రతినిధులు

మండలంలోని బషీరాబాద్ గ్రామంలో గ్రో మోర్ సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం భూసార పరీక్షలు, కార్బన్ వాడకంపై రైతులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కంపెనీ ప్రతినిధులు విష్ణువ్, మెరజ్ కాన్, మనోహర్ రైతులకు అవగాహన కల్పించారు. ఎన్నో ఏళ్లుగా నీళ్లలో అధికమవుతాదిలో రసాయన పదార్థాల వాడటం వల్ల, ఎరువుల వాడకంలో సమతుల్యత కోల్పోయి నేల, నీరు కాలుష్యంగా మారాయన్నారు. నేలలో ఉండి పంటలకు ఉపయోగపడే కొన్ని సూక్ష్మజీవుల శాతం క్రమంగా తగ్గిపోతుందని, ఫలితంగా అధిక దిగుబడులు రైతులు పొందలేకపోతున్నారని వివరించారు. శాస్త్రవేత్తలు పరిశోధనలు జరిపి నేలలో మొక్కలకు ఉపయోగపడే సూక్ష్మజీవుల శాతం పెంచాల్సిన అవసరం ఉందని తేల్చారని, దీనిని దృష్టిలో ఉంచుకొని కోరమండల్ ఫెర్టిలైజర్స్ భూసారాన్ని అభివృద్ధి పరిచి, భూమిని సారవంతం చేయగలిగిన శ్రేష్టమైన సేంద్రియ ఎరువైన కార్బన్ ను రైతులకు మార్కెట్లో ప్రవేశపెట్టిందని వివరించారు. కార్బన్ ను భూమిని దున్నేటప్పుడు గాని మొక్కలు నాటేటప్పుడు గానీ చెట్ల పాదల్లో మట్టితో కలిపి వేయవచ్చని తెలిపారు. కార్బన్ నల్ల భూమిలో గాని, ఎర్ర నెల్లలో గాని, ఇసుక నెలలో గాని, బంక భూములను వాడవచ్చు అన్నారు. కార్బన్స్ ఏందిరా కార్బన్ ని అందించి నేల సారాన్ని పెంచు తుందని, కార్బన్ వలన నేలలు గుల్లగా బారీ వేర్లు భూమిలోకి బాగా చొచ్చుకు పోతాయని తెలిపారు. కార్బన్ నెలలో తేమశాతాన్ని పెంచి సుక్ష్మ జీవుల అభివృద్ధికి తోడ్పడుతుందని, ఎరువుల వినియోగ సామర్థ్యాన్ని పెంచుతుందని, సుక్ష్మ పోషకాలను మొక్కలకు అందుబాటులో తీసుకువచ్చి నేలను సారవంతం చేసి నాణ్యమైన దిగుబడి వస్తుందని రైతులకు వివరించారు.గ్రామ పంచాయతీ కార్యాలయం ఆవరణలో శనివారం ఉదయం రైతుల నుంచి సేకరించిన మట్టి తీసుకొని భూసార పరీక్షలు కోరమాండల్ కంపెనీ ఆధ్వర్యంలో నిర్వహిస్తామని కంపెనీ ప్రతినిధులు తెలిపారు. సారవంతమైన భూముల్లో అధిక పంటలు పండించడానికి ఆస్కారం ఉంటుందని వివరించారు.కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ స క్కరం అశోక్, రైతులు మహేష్, తోట అప్పయ్య, మోహన్, బాశెట్టి గంగాధర్,రాజు, శ్రీనివాస్, శ్రీనివాస్, శ్రీనివాస్, సంపత్, మనోజ్, దేవదాస్, రైతులు, పాల్గొన్నారు.

రైతులను ఆదుకోవాలి



సత్యాగ్రహ దీక్షలో ఎమ్మెల్యే, ఎంపీ, నాయకులు

నవతెలంగాణ- కామారెడ్డి

కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఎన్నో హామీలు ఇచ్చి అధికారం లోకి వచ్చిందని, ప్రభుత్వం రైతు వ్యతిరేక విధానాలను అవలంభిస్తుందని జహీరాబాద్ బిజెపి పార్లమెంట్ అభ్యర్థి బీబీ పాటిల్ అన్నారు. బిజెపి కామారెడ్డి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయం ముందు రైతు సత్యాగ్రహ దీక్ష కార్యక్రమం శుక్రవారం చేపట్టారు. ఈ కార్యక్రమంలో జహీరాబాద్ పార్లమెంటు సభ్యులు బీబీ పాటిల్, కామారెడ్డి నియోజకవర్గం ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ బీబీ పాటిల్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ రైతులను మభ్యపెట్టిందని మండిపడ్డారు. రైతు కూలీలకు, కౌలు రైతులకు చేయూతనిస్తామని భరోసా ఇచ్చి ఇప్పుడు మాట తప్పారని, అకాల వర్షానికి నష్టపోయిన పంటలకు ఎకరానికి రూ.25000 పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమం లో బిజెపి జిల్లా అధ్యక్షులు, మాజీ శాసనసభ్యులు అరుణతార, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బాణాల లక్ష్మారెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు, ఎండాల లక్ష్మీనారాయణ,కామారెడ్డి జిల్లా అన్ని మండలాల పదాధికారులు అన్ని మోర్చాలా పదాధికారులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

జగ్జీవన్ రామ్ ఆశయాలను ఆచరణలో పెట్టాలి

- సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో జయంతి వేడుకలు



నివాళి అర్పిస్తున్న సీపీఐ(ఎం) నాయకులు

నవతెలంగాణ-ఆర్మూర్

జగ్జీవన్ రామ్ ఆశయాలను ఆచరణలో పెట్టాలని సీపీఐ(ఎం) డివిజన్ కార్యదర్శి పల్లపు వెంకటేశ్, పట్టణ కార్యదర్శి కుతాడి ఎల్లయ్య పిలుపునిచ్చారు. పార్టీ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో పట్టణంలోని మల్లేడి చెరువు కట్ట పై గల బాబు జగ్జీవన్ రావు విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. బాబు జగ్జీవన్ రావు కేంద్ర మంత్రిగా ఉండి సామాన్య నిరు పేద ప్రజలకు అనేక సేవలు చేశారని బడుగు బలహీన వర్గాలకు ఆశాజ్యోతి బాబు జగ్జీవన్ రావ్ అని అన్నారు.

కానీ నేటి పాలకులు దేశాన్ని ప్రజాస్వామ్యాన్ని కూని చేస్తూ భారత రాజ్యాంగం పట్ల చిత్తశుద్ధి లేకుండా వ్యవహరిస్తున్నారని అయన అన్నారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడటానికి భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవడానికి దేశ సార్వ బౌమ్యధికారాన్ని కాపాడుకోవడానికి పేద ప్రజలందరూ ఐక్యంగా పోరాటాలు చేయ్యాలని పిలుపునిచ్చారు.

ఆస్తికోసం మామను హత్య చేసిన అల్లుడు

- ప్రమాదంగా చిత్రీకరించేందుకు యత్నం
- కేసును ఛేదించిన పోలీసులు



నిందితులను అరెస్ట్ చేసి వివరాలు వెల్లడిస్తున్న పోలీసులు

నవతెలంగాణ-నిజాంసాగర్

ఆస్తిని కాజేసేందుకు మామను హత్య చేసిన అల్లుడు.. హత్యను ప్రమాదకరంగా చిత్రీకరించాలని చూశాడు. పోలీసులు కేసును ఛేదించి నిందితులను అరెస్ట్ చేశారు. వివరాల్లోకి వెళ్తే.. ఎస్సై సుధాకర్ తెలిపిన వివరాల ప్రకారం బూర్గుల్ గ్రామానికి చెందిన చాకలి పోచయ్య (56) భార్య లక్ష్మి పదేండ్ల క్రితం మృతిచెందింది. అతనికి ఒక కూతురు ఉంది. ఆమె ఐదేళ్ల క్రితం అదే గ్రామానికి చెందిన నడిమింటి శ్రీకాంత్‌ను ప్రేమ వివాహం చేసుకుంది. బుధవారం రాత్రి పోచయ్య ఓ వివాహ వేడుకలో పాల్గొని బురుగుల నుంచి మహమ్మద్ నగర్ కు ద్విచక్ర వాహనంపై వెళ్ళాడు. కాగా గురువారం ఉదయం అతడి వాహనం నిజాంసాగర్ ప్రధాన కాలువ కెనాల్ పై మృతి దేహం గాలిపూర్ గ్రామ శివారులో కనిపించింది. స్థానికులు మృతదేహాన్ని గమనించి నీటిలో నుంచి తీసి పోలీసులకు సమాచారం ఇచ్చారు. సంఘటన స్థలానికి బాన్సువాడ సిఐ సత్యనారాయణ, పిట్లం ఎస్సై నిరేష్, నిజం సాగర్ పోలీస్ సిబ్బంది ఘటన స్థలాన్ని పరిశీలించారు. కాగా అనుమానాస్పద స్థితిలో మృతదేహం ఉండటంతో విచారణ చేపట్టారు. పోచయ్యకు ఉన్న మూడు ఎకరాల ఆస్తికోసం అల్లుడు శ్రీకాంత్, గ్రామానికి చెందిన మరో ఇద్దరు షేక్ మహబూబ్, నడిమింటి రాములతో కలిసి హత్య చేసి ప్రమాదంగా చిత్రీకరించినట్టు తెలిపారు. వారిని అరెస్టు చేసి జ్యుడీషియల్ రిమాండ్‌కు పంపినట్టు తెలిపారు. ఈ కేసును త్వరగా ఛేదించడానికి సహకరించిన ఎస్ఐ సుధాకర్, నిజం సాగర్ పోలీస్ సిబ్బందికి సీఐ సత్యనారాయణ అభినందించారు.